ఆంధ్రజ్యోతి 30 MAR 2018 ఆంధ్రజ్యోతి

## ఉగాది ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లాడి

**యానాం, మార్చి 29:** యానాం నుంచి పుదుచ్చేరిలో విద్యనభ్యసించేందుకు వచ్చామనే భావన ప్రతి విద్యార్థి రోజూ గుర్తించుకోవాలని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు కోరారు. పుదుచ్చేరిలోని మదర్ థెరిసా నర్సింగ్ కళాశాలలో తెలుగు విద్యార్థులు నిర్వహించిన ఉగాది వేడుకలలో మంత్రి మల్లాడి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో జనగణన ప్రకారం తెలుగు ప్రజలు మూడోస్థానంలో ఉన్నారన్నారు. తమిళులు కొత్త సంవత్సరానికి ఇచ్చిన ప్రాముఖ్యతను తెలుగువారైనా మనం ఉగాదికి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ అధికారి రంగనాదన్ మాట్లాడుతూ యానాం ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచారని, 20 సంవత్సరాల క్రితం తాను యానాం వచ్చినప్పటికీ, ఇప్పటికీ అభివృద్ధిలో ఎంతో మార్పు వచ్చిందన్నారు. విద్యార్థులు ఉగాది ప్రాముఖ్యతను వివరించే విధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగు అధ్యాపకురాలు విజయలక్ష్మి

## మహిళా సాధికారతపై అవగాహన సదస్సు

**గిరియాంపేట (యానాం), మార్చి 29:** యానాం శివారు గిరియాంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా సాధికారత అంశంపై రెండు రోజులుగా జరుగుతున్న అవగాహన సదస్సు గురువారంతో ముగిసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దంగేటి త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకురాలు కె.విజయలక్ష్మి, సర్వశిక్షాభియాన్ ఏడీపీసీ కమిడి ప్రభాకరరావు, ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు శివగాయత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ మధ్యమిక శిక్షా అభియాన్‌లో భాగంగా రెండు రోజులపాటు అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వక్తలు విజయలక్ష్మి, శివగాయత్రి మహిళా సాధికారతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నితిన్‌గోహ్వాల్

## మహిళా సంరక్షణపై అవగాహన సదస్సు

**యానాం, మార్చి 29:** యానాం నియోజకవర్గంలో మహిళల రక్షణకు సంబంధించి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. యానాం ఎస్పీ నితిన్‌గోహ్వాల్ గురువారం ఈ కార్యక్రమాన్ని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి 9 అంగన్‌వాడీ సెంటర్లలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది, యానాం ఉమాఎడ్యుకేషనల్, చైల్డ్‌లైన్ ప్రతినిధులు హాజరయ్యారు. ఎస్పీ మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీస్‌శాఖ రక్షణ చర్యలు తీసుకుంటుందన్నారు. ఆయా వార్డులలో ఉన్న అంగన్‌వాడీ ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి మహిళల ఇబ్బందులను పోలీస్‌స్టేషన్‌లో తెలపాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు శివకుమార్, బికనకారావు మాట్లాడారు. సమావేశంలో వివిధ అంగన్‌వాడీ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల కాన్వొకేషన్ ప్రదర్శన

**యర్రా గార్డెన్స్ (యానాం), మార్చి 29:** యర్రా గార్డెన్స్‌లో ఉన్న నల్లం విద్యా సంస్థల ఆధ్వర్యంలో గురువారం కిడ్స్ కాన్వొకేషన్ కార్యక్రమం జరిగింది. నల్లం రెసిడెన్షియల్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి విద్యా సంస్థల చైర్మన్ నల్లం నాగబాబు, మంగా సత్యనారాయణ, ఎం.లోవరాజులు హాజరయ్యారు. కార్యక్రమానుద్దేశించి చైర్మన్ నాగబాబు మాట్లాడారు. అనంతరం నల్లం విద్యాసంస్థలలోని శ్రీసాయి విద్యానికేతన్, నల్లం రెసిడెన్షియల్ కాన్సెప్ట్ స్కూల్‌లోని యూకేజీ స్థాయి విద్యార్థులకు కాన్వొకేషన్ కార్యక్రమంలో భాగంగా కాన్వొకేషన్ పత్రాలను అందజేశారు. పాఠశాలలో వివిధ విభాగాలలో ప్రతిభ సాధించిన విద్యార్థులను మెమెంటోతో సత్కరించారు. యూకేజీ విద్యార్థిని స్నిగ్ధ ప్రపంచ దేశాలు, వాటి రాజధానుల పేర్లను చెప్పి ఆశ్చర్యానికి గురిచేసింది. కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రతినిధులు అకుల వెంకట నాగలక్ష్మి, పెద్దిరెడ్డి లక్ష్మీసుధ, పోలిశెట్టి తాతారావు, మంగళ, ఎంఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.




పాఠశాలలో ప్రతిభ సాధించిన విద్యార్థులను సత్కరిస్తున్న విద్యా సంస్థల ప్రతినిధులు



## బేటీ బచావో -బేటీ పడావో ర్యాలీ

**యానాం, మార్చి 29:** యర్రా గార్డెన్స్‌లో గల శారదా విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు బేటీబచావో, బేటీపడావోలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు చిక్కాల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ ఆడపిల్లలను కాపాడండి, చదివించండి నినాదాలతో యానాం వీధుల్లో అవగాహన ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీని పాఠశాల ఆవరణలో విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామోపాధ్యాయులు చింతా వెంకన్న, ఉపాధ్యాయు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 1 నుంచి యానాంలో ప్రభుత్వ పనివేళల మార్పు

**యానాం, మార్చి 29:** పుదుచ్చేరి ప్రభుత్వ ఆదేశాల మేరకు యానాంలోని ప్రభుత్వ కార్యాలయాల పనివేళల్లో మార్పులు చేస్తున్నట్లు ప్రాంతీయ పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. వేసవి దృష్ట్యా వచ్చేనెల ఏప్రిల్ 1 నుంచి జూన్ 15వ తేదీ వరకు యానాం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలలో పనివేళలు మార్పు చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, మధ్యాహ్నం 12.30 నుంచి 2.30 వరకు భోజన విరామం సమయంగా కేటాయించారు. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 6 వరకు రెండవ పూటగా పనివేళలు మార్పు చేయనున్నామన్నారు. యానాంలోని న్యాయ, ఆరోగ్య, విద్య, విద్యుత్ శాఖలకు మినహా అన్ని శాఖలకు వర్తిస్తుందన్నారు.

30 MAR 2018

# కొత్తగా.. కొంగొత్తగా..

## వేసవి విహారానికి యానాం సిద్ధం



ఫిష్ పెడిక్యూర్‌లో చేపల గిలిగింతలు ఆస్వాదిస్తూ

న్యూస్‌టుడే, యానాం

వేసవి వస్తుందంటే చాలు... పల్లెటూళ్లలోని నాన్నమ్మ, అమ్మమ్మ, తాతయ్య, మావయ్య తదితర బంధువుల ఇళ్లకు వెళ్లి సరదాగా కొద్ది రోజులు గడిపి వద్దామనుకునే కుటుంబాలు అనేకం. చదువుల ఒత్తిళ్ల నుంచి బయటపడేందుకు కోనసీమకు, జిల్లాకు వచ్చే వారు పరిసరాల్లోని ప్రముఖ పట్టణాలు, ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలను సందర్శించడం పరిపాటి. వారికోసం తగు వినోదం అందించడానికి చారిత్రక ప్రాధాన్యం, అందమైన ప్రకృతికి నెలవుగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం ఈ పర్యాయం ప్రత్యేకంగా సిద్ధమవుతోంది. ప్రధాన పర్యాటక ప్రదేశమైన గౌతమీ గోదావరి తీరంలోని రాజీవ్ రివర్‌బీచ్ నుంచి అయిదో నంబరు దీవికి వెళ్లడానికి పర్యాటక శాఖ వివిధ రకాల బోట్లను సిద్ధం చేసింది. పెద్ద వారి మాటలా ఉన్నా... పిల్లలు, యువత కోసం పర్యాటక శాఖ తాజాగా ట్రాంపోలిన్, పెడిక్యూర్, గన్ షూటింగ్, రివాల్వర్ షూటింగ్, విల్లుతో బాణాలు విసరడం వంటి వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. ముంబై నుంచి తెచ్చిన ప్రత్యేక చేపలతో ఉండిన పెడిక్యూర్‌లో నీటిలో పెట్టిన కాళ్లను నాజూకుగా కొరకడంతో చక్కిలిగిలి పెట్టిన అనుభూతికి లోనవుతారు. చిన్నారులు ట్రాంపోలిన్ ఎక్కి గంతులేస్తుండగా, గన్, రివాల్వర్ షూటింగ్‌తో సరదా తీర్చుకుంటున్నారు. కవులు, ప్రకృతి ప్రేమికులు పరవశించిపోయే అందమైన సూర్యాస్తమయం కనిపించే యానాంకు ఈ ఏడాది అత్యధిక సంఖ్యలో వచ్చే పర్యాటకుల కోసం టూరిజం శాఖ తగు రీతిలో సిద్ధమవుతోంది.



### ఇక్కడెంతో హాయిగా ఉంది..

రాజీవ్ రివర్‌బీచ్‌లో ఏర్పాటు చేసిన ట్రాంపోలిన్, ఇతర వినోద కార్యక్రమాలు చక్కగా ఉన్నాయి. పదవ తరగతి పరీక్షలు రాసిన మాకు యానాం రావడం ఎంతో సరదాగా అనిపించింది. యానాం ప్రాధాన్యతను, ఇక్కడి చారిత్రక, పర్యాటక విశేషాలను తెలియజేసేలా బోర్డులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే కొత్తవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

- టేకిమూడి స్నేహ, పదో తరగతి విద్యార్థిని, జి.వేమవరం



### గన్ షూటింగ్ సరదా తీరింది..

ఎన్‌సీసీలో చేరితే తుపాకీ కాల్చడం నేర్పుతారని మా మాస్టారు చెప్పారు. ఇక్కడ తుపాకీ కాల్చడం వల్ల గన్ షూటింగ్ సరదా తీరింది. పర్యాటకశాఖ ఇలాంటి వినోదం ఏర్పాటు చేయడం అభినందనీయం.

- గంజా మహాలక్ష్మి, పదో తరగతి విద్యార్థిని, జి.వేమవరం

### మరికొన్ని ఏర్పాటు చేస్తున్నాం...

యానాం బీచ్‌కు వచ్చే సందర్శకుల కోసం పారా సైలింగ్, బంపర్ బోట్ వంటి మరికొన్ని ఆకర్షణలు ఏర్పాటు చేయనున్నాం. దశలవారీగా వినోదాల్ని పెంచుతాం. పుదుచ్చేరి పర్యాటకశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పర్యాటక కేంద్రాల్లో మరి కొన్ని ఆకర్షణలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

- మురళీధర్, ఇన్‌ఛార్జి, సీగల్స్



### మంచి నిర్ణయం...

యానాం బీచ్‌లో గన్ షూటింగ్ ఏర్పాటు చేయడం మంచి నిర్ణయం. దీనివల్ల వినోదంతో పాటు మన ఏకాగ్రత ఏమేరకు ఉన్నది తెలుస్తుంది. యానాంలో పర్యాటకరంగం రోజురోజుకు అభివృద్ధి చెందుతోంది. ఇదే విధంగా గోదావరి అవతలి గట్టయిన ఎదుర్లంకలోనూ అభివృద్ధి చేస్తే సందర్శకులు మరింతగా పెరుగుతారు.

- జానీ, సందర్శకుడు



రైఫిల్ షూటింగ్ చేస్తున్న విద్యార్థినులు

ఈనాడు 30 MAR 2018

# ఆత్మవిశ్వాసంతోనే లక్ష్య సాధన



చిన్నారికి బహుమతి అందిస్తున్న చిత్రం

**గిరియాంపేట (యానాం), న్యూస్‌టుడే:** మహిళలు ఆత్మ విశ్వాసంతో లక్ష్య సాధనకు పాటుపడాలని విద్యా శాఖాధికారి కాలే సాయినాథ్, సర్వశిక్షాభియాన్ అసి స్టెంట్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కమిడి ప్రభాకర రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకు రాలు కె.విజయలక్ష్మి ఉద్బోధించారు. స్థానిక పెరుంతలై వర్ కామరాజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురు వారం బాలికా సాధికారత, మహిళా చైతన్యం గురించి రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాభియాన్ ద్వారా నిర్వహించిన రెండు రోజుల శిక్షణ ముగింపు వేడుకలో వక్తలు ప్రసం గించారు. సభకు ప్రధానోపాధ్యాయుడు దంగేటి త్రిమూ ర్తులు అధ్యక్షత వహించగా మహిళా సాధికారత గురించి కె.విజయలక్ష్మి, బాలికల వ్యక్తిగత పరిశుభ్రత గురించి డాక్టర్ డి.శివగాయత్రి వివరించారు.

### బాలికా సాధికారతపై ర్యాలీ

యానాంలో బాలికా సంరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించడానికి శారదా విద్యానికేతన్ విద్యార్థులు గురు వారం మధ్యాహ్నం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. దీనిని ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు చిక్కాల వెంక టేశ్వరరావు, వ్యాయామోపాధ్యాయుడు చింతా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

□ నల్లం రెసిడెన్షియల్ కాన్సెప్ట్ స్కూల్, సాయి విద్యా సంస్థల్లో చదువుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం జరి గింది. వేడుకను స్థానిక ప్రముఖుడు మంగా సత్యనారా యణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్లం నాగ బాబు, నల్లం రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అల రించాయి.

# మహిళల రక్షణకు చర్యలు

యానాం, న్యూస్‌టుడే: ఆకతాయిలు, గృహ హింసకు గురయ్యే మహిళల కోసం సంరక్షణ విభాగాలను యానాం నియోజకవ ర్గంలో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్ నితిన్ గౌహాల్ వివరించారు. యానాం లోని పోలీస్ స్టేషన్‌లో గురువారం సాయంత్రం అంగన్‌వాడీ సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు, చైల్డ్ లైన్ సభ్యులు, వివిధ గ్రామాల మహిళా సంఘాల ప్రతినిధులతో మహిళా సంరక్షణ విభాగం ఏర్పాటు లక్ష్యాల గురించి ఎస్పీ వివరిం చారు. పుదుచ్చేరి లెఫ్ట్‌నెంట్ గవర్నర్ కిరణ్ బేడీ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళా సంరక్షణ విభాగాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి గ్రామం నుంచి ఇద్దరు చొప్పున మహి ళలను పోలీస్ వలంటీర్లుగా ఎంపిక చేస్తామ న్నారు. వీరు మహిళ లకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించేందుకు, లేదా టోల్ ఫ్రీ నంబరు ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యాసంస్థల స్థాయిలో ప్రతి విద్యాలయంలో ఇద్దరు విద్యార్థినులను వలంటీర్లుగా నియమి స్తామని వివరించారు. మహిళలు, విద్యార్థినుల ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇస్తామన్నారు. సమావేశానికి హాజరైన ప్రతినిధుల అభిప్రాయాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎస్సై వి.శివకుమార్, యానాం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ సి.హెచ్. లక్ష్మీ బాయి, జువనైల్ జస్టిస్ బోర్డు సభ్యుడు సున్నా వెంక టరామకృష్ణారావు, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ఎస్. ప్రియాంక, ట్రాఫిక్ ఎస్సై బి.కనకారావు, వైర్‌లెస్ ఎస్సై వి.లక్ష్మీ నారాయణ, ఏఎస్సై పులిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మహిళా సంఘాలు, అంగన్‌వాడీ ప్రతినిధులతో ఎస్పీ సమావేశం

# పన్నుల చెల్లింపునకు అంగీకారం

యానాం, న్యూస్‌టుడే: యానాంలోని పురపాలక సంఘానికి ఆరు పరిశ్రమలు, ఒక రైసుమిల్లు చెల్లించాల్సిన పన్నుల బకాయి గురించి లోక్ అదాలత్‌ను ఆశ్రయించగా రూ.3.43 లక్షలు మొత్తం నిర్ణీత గడువులోగా చెల్లించేందుకు సదరు సంస్థల యజమానులు న్యాయమూర్తి వద్ద అంగీకరించినట్లు యానాం మున్సిపల్ కమిషనర్ గుబ్బా గౌరీసరోజ తెలిపారు. అనేక ఏళ్ల నుంచి చెల్లించాల్సిన ఆస్తి పన్నుల గురించి బిల్ కలెక్టర్లు పరి శ్రమల చుట్టూ తిరిగినా చెల్లించకపోవడంతో కొత్త కమిషనర్ లోక్ అదాలత్‌ను ఆశ్రయించారు. యానాం తాలూకా లోక్ అదాలత్ ఛైర్మన్ హరిహరకుమార్ సంబంధిత పరిశ్రమల యజమానులను పిలిచి విచారించగా రెండు నెలల్లో బకాయిలు చెల్లించేందుకు వారు అంగీకరించారని కమిషనర్ తెలిపారు. భాగ్యలక్ష్మి రైసుమిల్ రూ.96 వేలు, లార్డ్ వెంకీ, సైంటిఫిక్ రెమి డీస్, సైంటిఫిక్ ల్యాబ్, వెంకీ పేరెంటల్స్ వాడిక, విశ్వేశ్వర పరి శ్రమలు రూ.2.47 లక్షల మొత్తాన్ని చెల్లించేందుకు అంగీకరిం చాయన్నారు. గురువారం వీరు రూ.25 వేలు చెల్లించారు.

## గొల్లపల్లి జయంతి

యానాం, న్యూస్‌టుడే: దివంగత నేత, పుదుచ్చేరి బాజపా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గొల్లపల్లి గంగాధర ప్రతాప్ జయంతిని గురువారం స్థానిక కె జంక్షన్‌లో నిర్వహించారు. గొల్లపల్లి యువసేన ప్రతినిధి మందపాక సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నల్లా వెంకన్న, సుంకర కార్తీక్, నల్లా సుబ్బారావు, గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

## 1 నుంచి పనివేళల్లో మార్పు

యానాం: ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో పుదుచ్చేరి ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏప్రిల్ 1 నుంచి యానాంలోని ప్రభుత్వ కార్యాలయాల పనివేళలు మార నున్నాయి. ఒకటి నుంచి జూన్ 15 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 నుంచి 6 గంటల వరకు పనిచేస్తాయని పరిపాలనాధికారి డి.సుబ్రహ్మణ్యేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు.

## ఈత పోటీలో లక్ష్మికి పతకాలు


సాధించిన పతకాలతో లక్ష్మి, కోచ్ జేమ్స్

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో మంగళ, బుధవారాల్లో జరిగిన అంతర కళాశాలల క్రీడా పోటీల్లో పాల్గొన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశా లలో బీఎస్సీ చివరి సంవత్సరం విద్యార్థిని పి.లక్ష్మి ఈత పోటీల్లో ప్రథమ స్థానం సాధించినట్లు కోచ్ జేమ్స్ తెలిపారు. 50 మీటర్ల స్విమ్మింగ్ ఫ్రీస్టైల్, బ్యాక్ స్ట్రోక్ విభాగాల్లో విశ్వవిద్యాలయం స్థాయిలో నాలుగు రీజియన్ల విద్యార్థినులు పోటీ పడగా లక్ష్మి ప్రథమ స్థానం సాధించిందన్నారు. గత ఏడాది కర్ణాటకలోని ఉడిపిలో జరిగిన జాతీయస్థాయి స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచి వెండి పతకాన్ని లక్ష్మి కైవసం చేసుకున్నారు. ఆమెను కళాశాల ప్రధానాచార్యుడు జయరాజ్ డేనియల్, ఇన్ ఛార్జి ఆచార్యుడు వరుగు భాస్కరరెడ్డి, పీఈఈఎల్ఎస్ విభాగం అధ్యాపకులు, కోచ్ ఉదయ్‌కుమార్ అభినందనలు తెలిపారు.

తేది: 30 MAR 2018

## మహిళా రక్షణలో భాగస్వామ్యం అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నితిన్ గోహల్

యానాం: మహిళల రక్షణలో అందరూ భాగస్వాములు కావడం ద్వారా అసాంఘిక శక్తుల ఆటకట్టించవచ్చునని ఎస్పీ నితిన్ గోహల్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారంజరిగిన ఉమెన్ ప్రొటెక్షన్ గ్రూప్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళలపై ఈవ్‌టీజింగ్, అత్యాచారాలు, భార్యాభర్తల మధ్య ఘర్షణలు నిత్యం జరుగుతున్నాయని ఈ నేపథ్యంలో వీటిని అరికట్టడంలో మహిళలంతో కలిసి వుండే వివిధ స్వచ్ఛంద సంస్థలు, వివిధ ప్రభుత్వ శాఖలు భాగస్వాములు కావాలన్నారు. ఆ విధంగా పోలీస్‌స్టేషన్‌కు వాటికి సంబంధించిన ఖ్యాగాని, సమాచారాన్ని అందజేసే విధంగా ప్రయత్నించాలని కోరారు. ఎస్ఐలు శివకుమార్, బడుగు కనకారావు, వైసెస్ ఎస్ఐ టీఎస్ఎల్ నారాయణ, చైల్డ్‌లైన్ నున్న రామకృష్ణారావు, బీట్ ఆఫీసర్లు కడలి మధు, పెయ్యల గణేష్, మహిళాకానిస్టేబుల్స్, హోమ్‌గార్డులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

### గొల్లపల్లి 54వ జయంతి

యానాం: చిన్నా సెంటర్‌లో సీనియర్ బీజేపీ నాయకుడు, దివంగత గొల్లపల్లి గంగాధర్ ప్రతాప్ 54వ జయంతిని గురువారం అభిమానులు, నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలగా అభ్యుదయ సంఘం అధ్యక్షుడు నల్లా వెంకన్న మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతం పోరాడి అందరి హృదయాలలో గంగాధర్‌ప్రతాప్ చిరస్థాయిగా నిలిచారన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కనకాల రామదాసు మందపాక సత్తిబాబు, నల్లం సుబ్బారావు, సుంకర కార్తీక్, రామదాసు, మల్లిపూడి గంగాధరం, అన్నందేడి చంద్రరావు, బండారు వెంకన్న పాల్గొన్నారు.

## మహిళా సాధికారితతోనే అభివృద్ధి

యానాం: మహిళా సాధికారిత సాధించడం ద్వారానే కుటుంబాభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమని ఎస్‌టీపీపీ జూనియర్ కళాశాల అధ్యాపకురాలు విజయలక్ష్మి అన్నారు. స్థానిక గిరియాంపేట పెరుంతలైవార్ కామరాజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా సాధికారిత అనే అంశంపై గురువారం జరిగిన రెండో రోజు సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళలు ముఖ్యంగా వారి రక్షణకు కల్పించిన చట్టాలపై పూర్తి అవగాహన తీసుకురావాల్సిన ఆవశ్యకత వివరించారు. ప్రధానోపాధ్యాయుడు దంగేటి త్రిమూర్తులు మాట్లాడుతూ మహిళలపై శిశు దశ నుంచే వివక్షతకు గురిచేయడం దారుణమన్నారు. మహిళలు అన్ని రంగాల్లోను రాణించేలా వారికి అవకాశాలు కల్పించాలని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్, ఎస్ఎస్ఏ అధికారి కమిడి ప్రభాకరరావు, వైద్యురాలు శివగాయత్రి పాల్గొన్నారు.

## ఏపీ గవర్నర్‌గా వెళ్లను: కిరణ్‌బేడి

యానాం: ఏపీ రాష్ట్ర గవర్నర్‌గా తాను వెళ్లనున్నట్లు వస్తున్న వార్తలు నిరాధారమని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ తోసిపుచ్చారు. తాను చేపట్టే కార్యక్రమాలతో ఈ ప్రాంతంలో తనకు మంచిపేరు వస్తోందని, ఈ తరుణంలో పుదుచ్చేరిలోనే ఎల్జీగా పూర్తికాలం కొనసాగుతానన్నారు.

### ఘనంగా కిడ్స్ కాన్వొకేషన్-2018

యానాం: శ్రీసాయి, నల్లం విద్యా సంస్థలలో కిడ్స్ కాన్వొకేషన్‌ను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక యర్రా గార్డెన్‌లో శ్రీసాయి క్యాంపస్‌లో యూకేజీ విద్యార్థులకు కిడ్స్ కాన్వొకేషన్-2018 గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని చైర్మెన్ నల్లం నాగబాబు ప్రారంభించారు. ముఖ్యఅతిథి మంగా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడం ద్వారా వారిని భావి పౌరులుగా తీర్చిదిద్దుతున్న విద్యా సంస్థలను అభినందించారు. విద్యా సంస్థల డైరెక్టర్ ఆకుల వెంకటనాగలక్ష్మి, నల్లం కాన్సెప్ట్ డైరెక్టర్ పెద్దిరెడ్డి లక్ష్మీసుధ, హెచ్‌ఎం పోలిశెట్టి తాతారావు, ప్రశాంతి, మంగళ, ప్రిన్సిపాల్ లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

### అమిత్‌షా పిలుపుతో ఢిల్లీకి రంగసామి

యానాం: బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పిలుపుతో పుదుచ్చేరి మాజీ సీఎం రంగసామి గురువారం ఉదయం ఢిల్లీ వెళ్లారు. ముగ్గురు బీజేపీ నామినేటెడ్ ఎమ్మెల్యేలలో ట్రెజరర్ కేజీ శంకర్ అనారోగ్యంతో ఉండటంతో ఆయన మినహా మిగిలిన ఇద్దరు రంగసామితో పాటు ఢిల్లీ వెళ్లడం పుదుచ్చేరిలో చర్చనీయాంశమైంది. మద్రాసు హైకోర్టు నామినేటెడ్ ఎమ్మెల్యేల ఎంపిక సబబేనని తీర్పు ఇచ్చిన తరువాత కూడా వీరిని అసెంబ్లీలోనికి వెళ్లనీయకపోవడం వంటి అంశాలు చర్చించనున్నట్లు తెలిసింది.

## ప్రభుత్వ ఆఫీసు పనివేళల్లో మార్పులు

యానాం: వేసవిని దృష్టిలో ఉంచుకుని పుదుచ్చేరి ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాల పని వేళల్లో మార్పులు చేసిందని పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు గురువారం ప్రకటనలో తెలిపారు. యానాం రీజియన్‌లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, భోజన విరామం మధ్యాహ్నం 12.30 నుంచి 2.30 వరకు, మళ్లీ మధ్యాహ్నం 2.30 నుంచి 6.00 గంటల వరకు పనివేళలు ఉంటాయని అయితే ముఖ్యమైన న్యాయ, ఆరోగ్య, విద్య, విద్యుత్ శాఖలు పాతపని వేళల్లో యథావిధిగా పని చేయాల్సి ఉంటుందన్నారు. ఈ పని వేళలు ఏప్రిల్ ఒకటి నుంచి జూన్ 15 వరకు అమలులో ఉంటాయని తెలిపారు.

తేది: 30 MAR 2018



మంత్రి మల్లాడితో చర్చిస్తున్న దుబాయ్ ప్రతినిధి

## దుబాయ్ ఇన్వెస్టర్స్ సమావేశానికి మంత్రి మల్లాడికి ఆహ్వానం

యానాం, మార్చి 29: దుబాయ్‌లో జరిగే ఇన్వెస్టర్స్ సమావేశానికి హాజరు కావాలని పుదుచ్చేరి ఆరోగ్య, పర్యాటకశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావును దుబాయ్ దేశ ప్రతినిధులు ఆహ్వానం పలికారు. పుదుచ్చేరి వచ్చిన వారు ముఖ్యమంత్రి నారాయణస్వామితో పాటు మంత్రి మల్లాడిని కలిసి ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఏప్రిల్ 18, 19, 20 తేదీలలో దుబాయ్‌లో జరిగే ఇన్వెస్టర్స్ సమావేశానికి హాజరుకావాలని కోరారు. పుదుచ్చేరి రాష్ట్రానికి సంబంధించి పర్యాటక, పోర్టు అభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి ఇన్వెస్టర్స్‌తో సమావేశం జరగనుంది. దీనికి పుదుచ్చేరి తరపున ముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రి మల్లాడి హాజరుకావాలని కోరుతూ ఆహ్వానపత్రాలను అందజేశారు.

తేది: 30 MAR 2018

## ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు విరమించుకోవాలి

యానాం, మార్చి 29: ఎస్సీ వర్గీకరణపై కేంద్రం జోక్యం చేసుకోరాదని జిల్లాకు చెందిన పలువురు నాయకులు కేంద్ర మంత్రి రామ్‌దాస్ అథవాలెను కలిసి విన్నవించారు. మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పందు అశోక్‌కుమార్ నేతృత్వంలో ఢిల్లీలో ఆయన కార్యాలయంలో కలిశారు. ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను విరమించుకోవాలని కోరారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర జిల్లా మాలమహానాడు ప్రతినిధులతో పాటు యానాంకు చెందిన యాళ్ల జీవనప్రభాకర్, తిరుకోటి కళ్యాణ్‌బాబు తదితరులున్నారు.

30 MAR 2018

## ముగిసిన మహిళా సాధికారతపై అవగాహన సదస్సు

యానాం(ప్రభన్యూస్): యానాంశివారి గిరియాంపేటప్రభుత్వఉన్నత పాఠశాలలో మహిళా సాధికారత అంశంపై గత రెండు రోజులుగా జరుగుతున్న అవగాహన సదస్సు గురువారంతో ముగిసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దంగేటి త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిధిగా విద్యాశాఖాధికారి కాకే సాయినాథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకురాలు కె.విజయలక్ష్మి ,సర్వ శిక్షాభియాన్ ఏడీసీ కమిటీ ప్రభాకర రావు, ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు శివగాయత్రిలు హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రీయ మధ్యమిక శిక్షా అభియాన్ తోభాగంగా రెండు రోజులుపాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## దుబాయ్ ఇన్వెస్టర్స్ సమావేశానికి మంత్రి మల్లాడికి ఆహ్వానం

యానాం ప్రభన్యూస్: దుబాయ్ దేశంలో జరిగే ఇన్వెస్టర్స్ సమావేశానికి హాజరు కావాలని పుదుచ్చేరి ఆరోగ్య పర్యాటకశాఖ మంత్రి కృష్ణారావు ను దుబాయ్ దేశప్రతినిధిలు ఆహ్వానం పలికారు. ఈమేరకు పుదుచ్చేరి వచ్చిన వారుముఖ్యమంత్రి నారాయణస్వామితో పాటు మంత్రి మల్లాడి ని కలిసి ఆహ్వాన పత్రాలన ను అందజేసారు.ఏప్రిల్ 18,19,20 తేదిలలో దుబాయ్ లోజరిగే ఇ న్వెస్టర్స్ సమావేశానికి హాజరుకావాలని కోరారు. పుదుచ్చేరి రాష్ట్రానికి సంబంధించి పర్యాటక అభివృద్ధి పోర్టు [illegible]వృద్ధి పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి ఇన్వెస్టర్స్ తో సమావేశం జరగనుంది. ఈసమావేశానికి పుదుచ్చేరి ప్రభుత్వం తరపున ముఖ్య మంత్రి నారాయణస్వామి, మంత్రి మల్లాడి హాజరుకాలని కోరారు.

## వర్గీకరణ ప్రయత్నాలు విరమించుకోవాలి

యానాం ప్రభన్యూస్: దేశఅత్యున్నత న్యాయస్థానం కొట్టి వేసిన ఎస్ సి వర్గీకరణ అంశంపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోరాదని జిల్లాకు చెందిన పలువురు నాయకులు కేంద్ర మంత్రి రామ్ దాస్ అదవాలెను కలిసి విన్న వించారు. మాలనాయకులు జాతీయ అధ్యక్షుడు పండు అశోక్ కుమార్ నేతృత్వంలో బుధవారం ఢిల్లీ లోని కేంద్ర మంత్రిని ఆయన కార్యాల యంలో కలిసారు. ఎస్సి వర్గీకరణ ప్రయత్నాలను విరమిం చుకోవాలని కోరారు. ఇటీవల ఎస్ సి అట్రాసిటీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున సమీక్షించుకోవాలని ఆయనను గుణంగా చర్యలు తీసుకోవాలని కోరు తూ కేంద్రమంత్రి రామ్ దాస్ అదవాలేకు అశోక్ కుమార్ వివరించారు

## నల్లంలో కిడ్స్ కాన్వొకేషన్

యానాం ప్రభన్యూస్: స్థానిక యర్రా గార్డెన్స్ ఉన్న నల్లం విద్యాసంస్థలఆధ్వర్యంలో కిడ్స్ కాన్వొకేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. నల్లంరెసిడెన్సియల్ కాన్వెన్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంతి అధ్యక్షతన జరిగినా కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ నల్లం నాగబాబు ,మంగా సత్యనారాయణ, ఎం.లోవరాజులు హాజరయ్యారు. ఈసందర్భంగా కార్యక్రమంలోచైర్మన్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లోనూతన ఉత్సాహం పెంపొందించేందుకే ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నా రు. యానాం లో తొలిసారిగా యూనివర్సిటీ కాన్వొకేషన్ తరహాలో యూకేజీ విద్యార్థులకు ఈకార్యక్రమం నిర్వహించారు. ఆనందంగా ఉందన్నా రు. నల్లం విద్యాసంస్థలోని శ్రీసాయి విద్యానికేతన్ నల్లం రెసిడెన్షియల్ కాన్వెన్ట్ స్కూల్ లోనియూకేజీ స్థాయి విద్యార్థులకు కాకాన్వొకేషన్ కార్యక్రమంలో భాగంగా కాన్వొకేషన్ పత్రాలన ు అందజేసారు. అదేవిధంగా పాఠశాలలో వివిధవిభాగాలలలో ప్రతిభ సాధించిన విద్యార్థులకు ఈసందర్భంగా మెమొంటోతో సత్కరించారు. ఈకార్యక్రమంలో విద్యాసంస్థల ప్రతినిదులు ఆకుల వెంకట నాగలక్ష్మి, పెద్ది రెడ్డి లక్ష్మిసుధ,పోలిశెట్టి, తాతారావు, మంగళ ,రాజు పాల్గొన్నా రు.

30 MAR 2018

## ఆడపిల్లను బతికించాలని విద్యార్థుల ర్యాలి


ర్యాలీని ప్రారంభిస్తున్న సాయినాథ్

'బేటీ బచావో బేటీ పడావో' వారోత్సవాల్లో భాగంగా యానాం శారదా విద్యానికేతన్ విద్యార్థులు 'ఆడపిల్లను చదివించండి.. ఆడపిల్ల ను బతికించండి' అంటూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాకే సాయినాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శారదా విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయులు చిక్కాల వెంకటేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు చింతా వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల పనివేళలు మార్పు

ఏప్రిల్ 1 నుంచి యానాం ప్రభుత్వ కార్యాలయాల్లో పనివేళలు మార్పు చెందుతున్నాయని ప్రాంతీయ పరిపాలనాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో పూర్తి ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ, మళ్లీ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పని వేళలు మార్పు చేశారని పేర్కొన్నారు. జూన్ 15వ తేదీ వరకు ఈ సమయాల్లో అమల్లో ఉంటుందన్నారు. కోర్టు, ఆరోగ్యం, ఎడ్యుకేషన్, ఎలక్ట్రిసిటీ సంస్థలకు యథావిధిగా పనివేళలు ఉంటాయని చెప్పారు.

## ఘనంగా గొల్లపల్లి 54వ జయంతి

స్థానిక యానాం చిన్నా సెంటర్లో బీజేపి నేత గొల్లపల్లి గంగాధర ప్రతాప్ 54వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో నల్లా వెంకన్న, సుంకర కార్తీక్, మందపాక సత్తిబాబు, నల్లం సుబ్బారావు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతపై సదస్సు


సదస్సులో మాట్లాడుతున్న సిఐ

రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాభియాన్ ద్వారా మహిళా సాధికారతపై గురువారం అవగాహన సదస్సు నిర్వహిం చారు. సాధికారత, మహిళల ప్రాముఖ్యతపై గిరియాంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సదస్సు నిర్వహించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సి హెచ్.లక్ష్మీబాయ్, యానాం సిఐ గిడ్డ సత్యనారాయణ మాట్లాడారు. బాల్యవివాహాలు జరిగితే 1098 నెంబరుకి ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం త్రిమూర్తులు, సర్వశిక్షా అభియాన్ కో ఆర్డినేటర్ కమిడి ప్రభాకరరావు పాల్గొన్నారు.